
VC NEWS
# వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
నిజామాబాద్ శుక్రవారం 16 మే 2025
వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 293
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



**ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిలిపివేయాల్సిందే**

అప్పుడే సింధూజలాల గురించి ఆలోచిస్తాం

విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ స్పష్టీకరణ

2లో

## రాష్ట్రపతికి కాలపరిమితులు
# నిర్దేశించొచ్చా?

**రాష్ట్ర శాసనసభలు పంపిన బిల్లుల ఆమోదానికి సంబంధించి గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితులు విధిస్తూ ఇటీవల సుప్రీంకోర్టు వెలువరించిన సంచలన తీర్పునకు సంబంధించి మరో కీలక పరిణామం చోటుచేసుకుంది.**



2లో

ఎందుకు ప్రశ్నించారంటే.తమిళనాడు శాసనసభ ఆమోదం తెలిపిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్.రవి ఆమోదించకుండా తన వద్ద ఉంచుకోవడం సరికాదని గత నెల 8న సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. 415 పేజీల తీర్పును వెలువరించిన సర్వోన్నత న్యాయస్థానం, రాష్ట్రాలు పంపే బిల్లులను రాష్ట్రపతి/గవర్నర్ గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆమోదించడమో లేకుంటే తిప్పి పంపించడమో చేయాలని తీర్పిచ్చింది. బిల్లులను వెనక్కి పంపితే ఎందుకు అలా చేశారనే కారణాలు కూడా చెప్పాలని పేర్కొంది. గవర్నర్లు బిల్లులపై జాప్యం చేస్తుంటే సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని రాష్ట్రాలకు స్పష్టం చేసింది. గవర్నర్ల నిష్క్రియాపరత్వం న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని తెలిపింది. రాజ్యాంగ అధికరణం 142 ద్వారా అటువంటి సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలో 14 ప్రశ్నలను రాష్ట్రపతి సంధించారు.

- ఈ అధికారం మీకెవరు ఇచ్చారు?
- రాజ్యాంగంలో అలాంటి ప్రొవిజన్ ఉందా?
- రాష్ట్రపతి,గవర్నర్లను ఎలా ఆదేశిస్తారు
- తమిళనాడు గవర్నర్ కేసులో తీర్పుపై అభ్యంతరం
- సుప్రీం తీర్పుపై ప్రశ్నలు సంధించిన రాష్ట్రపతి
- రాజ్యాంగ ధర్మాసనం
- సమాధానం ఇస్తుందా అన్న ఉత్కంఠ

### యధాతథ స్థితి కొనసాగించకుంటే
# జైలుకెళ్లక తప్పదు

- కంచెగచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్ధరించండి
- భూములపై మరోమారు విచారించిన సుప్రీం
- విచారణ జూలై 18కి వాయిదా వేసిన ధర్మాసనం



2లో



బంగారం ధరలు ఢమాల్.. లక్ష నుంచి దిగజారుతూ.. నిన్న 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర 93930 దగ్గర ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 86100 దగ్గర ట్రేడ్ అయింది. ఇక, 10 గ్రాముల 18 క్యారెట్ల ధర 70450 దగ్గర ట్రేడ్ అయింది.



**వక్ఫ్ సవరణ బిల్లు చెల్లుబాటు కేసు**

మే20కి వాయిదా వేసిన సుప్రీం కోర్టు

2లో

# సీఎం తప్పు ఒప్పుకోవాలి: కేటీఆర్



హైదరాబాద్: కంచగచ్చిబౌలి భూముల విషయంలో వ్యవహరించిన తీరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన తప్పును ఒప్పుకోవాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ భూములపై విచారణ సందర్భంగా గురువారం సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలపై ఆయన ఒక ప్రకటనలో స్పందించారు. "కంచగచ్చిబౌలి అడవుల విధ్వంసానికి కారణమైన సీఎస్‌తో పాటు పలువురు అధికారులను జైలుకు పంపించాలా అంటూ ప్రభుత్వం తరపున వాదిస్తున్న అడ్వకేట్‌ను సుప్రీంకోర్టు హెచ్చరించింది. సీఎం రేవంత్ చేసిన తప్పులకు తెలంగాణ ప్రభుత్వ అధికారులు శిక్ష ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. ఆ భూములను అమ్మి రూ.10 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారు. ఇది ముమ్మాటికీ అవినీతి, నమ్మకద్రోహమే. కంచగచ్చిబౌలి భూములను ప్రభుత్వం కాపాడాల్సిందే. ఇప్పటికైనా

రేవంత్‌రెడ్డి బాధ్యత వహించి తప్పును ఒప్పుకోవాలి" అని కేటీఆర్ పేర్కొన్నారు.



2లో

## సరస్వతీ పుష్కరాలు
# ప్రారంభం

కాళేశ్వరం వద్ద సిఎం, మంత్రుల పుణ్యస్నానం

సరస్వతీమాత విగ్రహాన్ని ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి



2లో

## యాదాద్రిని దర్శించుకున్న సుందరాంగులు

## హుస్నాబాద్,సిరిసిల్ల జిల్లాలో సైనిక్ స్కూల్
### రాజ్‌నాథ్ సింగ్‌తో చర్చించా: బండి

హైదరాబాద్: సైనిక్ స్కూల్ వివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. హుస్నాబాద్,సిరిసిల్ల జిల్లాలో సైనిక్ స్కూల్ కోసం గత నెల 15న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ను కలిశానని వివరించారు. ఈ సంద్భరంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సైనిక్ స్కూల్ ఏర్పాటు- కోసం వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారన్నారు. తన విజ్ఞప్తికి రాజ్‌నాథ్ సానుకూలంగా స్పందించడం సంతోషంగా ఉందనన్నారు. దీనిపై రాజకీయం చేయడం తగదని బండి హెచ్చరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి సహకరించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వమైనా కలిసిరావాలని కోరుతున్నామన్నారు.



వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

# సరస్వతీ పుష్కరాలు ప్రారంభం



**కాళేశ్వరం:** కాళేశ్వరం వద్ద సరస్వతీ పుష్కరాలు ప్రారంభమయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో సరస్వతి నది పుష్కరాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సరస్వతీ పుష్కరస్నానం ఆచరించారు. గురువారం సాయంత్రం కాళేశ్వరం చేరుకున్న సిఎం రేవంత్.. సరస్వతీ పుష్కర ఘాట్ ను ప్రారంభించారు. అనంతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి పుష్కరస్నానం ఆచరించారు. ఆ తర్వాత సరస్వతీదేవి విగ్రహాన్ని సిఎం ఆవిష్కరించారు.అనంతరం నదీ మాతకు హారతి ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు– చేసిన 10 అడుగుల సరస్వతిదేవి విగ్రహాన్ని, భక్తుల వసతి కోసం నిర్మించిన 86 గదుల సముదాయాన్ని సీఎం ప్రారంభించారు. గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా సరస్వతి నది కలిసే ఈ త్రివేణి సంగమంలో ఈ నెల 26 వరకు ఈ మహాక్రతువు జరగనుంది. బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశంతో సరస్వతి నదికి పుష్కరాలు మొదల య్యాయి. బుధవారం రాత్రి 10.35 గంటలకే బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించి పుష్కరకాలం ప్రారంభమవుతున్నా.. గురువారం సూర్యోదయం నుంచి పుష్కర స్నానాలు ఆచరించాలని కాళేశ్వరం ఆలయ అర్చకులు వివరించారు. దీంతో గురువారం వేకువజామున 5.44 గంటలకు సరస్వతి ఘాట్ వద్ద శ్రీగురు మదనానంద సరస్వతి పీఠాధిపతి మాధవానంద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు. కాగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత, సరస్వతీ నదులు కలిసి త్రివేణి సంగమంగా ప్రవహిస్తోంది. కాళేశ్వర క్షేత్రం వద్ద త్రివేణి సంగమ తీరంలో ఇవాల్టి నుంచి ఈనెల 26వ తేదీ వరకు సుమారుగా 12 రోజుల పాటు– సరస్వతీ నది పుష్కరాలు జరుగునున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కాళేశ్వరం యాప్, వెబ్ పోర్టల్‌ను ప్రారంభించి, భక్తులు సాంకేతికంగా పొందే సేవలను సైతం అందులో పొందుపరిచారు. సదరు పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు సుమారు 50 వేలకు పైగా భక్తులు వచ్చి పుష్కర స్నానం చేయడంతో పాటు– పిండప్రదానం, దంపతీ స్నానం, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వార్లను దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు– చేశారు.

# రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన తప్ప ఏమీ లేదు

గుంటూరు: కొంతమంది పోలీస్ అధికారులు చట్టాన్ని అతిక్రమిస్తున్నారు.. వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదు.. నిబంధనలు అతిక్రమించిన పోలీసు అధికారులను ఎవర్ని వదలం.. కచ్చితంగా చట్టం ముందు దోషులుగా నిలబెడతామని మాజీ మంత్రి అంబటి రాంబాబు హెచ్చరించారు.. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి కొద్ది రోజుల్లో సంవత్సరం కావస్తుంది.. వైసీపీ గత 5 ఏళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధి, విశ్వసనీయత, ప్రజల కొనుగోళ్లు అన్ని బాగున్నాయి.. రాష్ట్రం అభివృద్ధి చెందింది.. కూటమి ఏడాది పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రం తిరోగమనం దిశగా అడుగులు వేస్తుందని విమర్శించారు.. వైఎస్ జగన్ ను ఏ విధంగా ఇబ్బంది పెడదాం అనే ధ్యాస తప్ప ప్రభుత్వానికి ఏమీ లేదు.. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన తప్ప ఏమీ లేదు.. ప్రజలు సూపర్ సిక్స్ హామీలు ఎక్కడ అని ప్రశ్నిస్తున్నారని అంబటి అన్నారు.. వైఎస్ జగన్ మొదట బిజినెస్‌లో భాగంగా భారతి సిమెంట్ ను ప్రారంభించారు. లేని పోనీ కారణాలు చూపించి భారతి సిమెంట్ సంస్థ సెక్రెటరీ బాలాజీ గోవిందప్పను విజయవాడ జైలుకు పంపిస్తున్నారని ఆరోపించారు అంబటి రాంబాబు.. దేశంలో ఎక్కడ లేని విధంగా ఐజీ స్థాయి వ్యక్తిని అరెస్ట్ చేస్తున్నారు. ఈ విధంగా ఇండస్ట్రీ ప్రతినిధులను భయపెడితే ఏ విధంగా ఏపీకి పరిశ్రమలు వస్తాయి.? అని ప్రశ్నించారు.. రౌడీ మాములు ఇవ్వకపోతే పరిశ్రమలకు అనుమతులు ఇవ్వమని కూటమి ప్రజా ప్రతినిధులు తెగేసి చెప్తున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రజా ప్రతినిధులు బరితెగించి మరి దోచుకుంటు–న్నారు. కప్పం కట్టలేదని పల్నాడు జిల్లాలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు రెండు సిమెంట్ కంపెనీలు
మూసేయించాడు అని ఫైర్ అయ్యారు.. జాతీయ రహదారి కాంట్రాక్ట్ ల కోసం సీఎం రమేష్ , నారాయణరెడ్డి లాంటి పెద్ద పెద్ద నాయకులు కొట్టుకుంటున్నారు. దౌర్జన్యాలు, దుర్మార్గాలు చేసి, ఏడాది పాలన పూర్తి చేశారు. ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఎందుకు ఓటు– వేశామని బాధ పడుతున్నారు.. గత ఐదేళ్ల వైసీపీనే బాగుంది అని ప్రజలు చెప్పుకుంటు–న్నారని వ్యాఖ్యానించారు.. ఇక, రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధి రెవిన్యూ తగ్గిపోయిందన్న రాంబాబు.. మోసానికి మారుపేరు చంద్రబాబు. అసలు ఒక పథకం అమలు చేయడానికి ఎంత బడ్జెట్ కావాలి, మీరు కేటాయిస్తుంది ఎంత..? అని ప్రశ్నించారు.. ప్రజలు మిమ్మల్ని ఎందుకు నమ్మాలని మాజీ మంత్రి అంబటి రాంబాబు నిలదీశారు..

# వక్ఫ్ సవరణ బిల్లు చెల్లుబాటు కేసు

న్యూఢిల్లీ:వక్ఫ్ సవరణ చట్టం 2025 రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై మే 20న విచారణ చేపడతామని సుప్రీంకోర్టు గురువారం వెల్లడించింది. ఈ కేసులో మధ్యంతర ఉపశమనం అవసరమా కాదా అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ ఎ.జి.మసిహ్‌లతో కూడిన ధర్మాసనం పరిశీలించనుంది. అప్పటివరకు, కేంద్ర ప్రభుత్వం చట్టంలోని నిబంధనలు అమలు చేయదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఇచ్చిన హామీ కొనసాగుతుందని ధర్మాసనం తెలిపింది. ఈ పిటిషన్‌ల విచారణ నుండి భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా తప్పుకున్న సంగతి తెలిసిందే. ఈ నెల 13న తాను పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ఈ అంశంపై ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులను జారీ చేయాలనుకోవడం లేదని లేదా రిజర్వ్ చేయాలని కూడా అనుకోవడం లేదని మే 5న విచారణ సందర్భంగా జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. ఈ వక్ఫ్ సవరణ చట్టాన్ని సవలు చేస్తున్న పిటిషన్‌లపై తదుపరి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ బి.ఆర్.గవారు నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపడుతుందని అన్నారు. విచారణను నేటికి వాయిదే వేశారు.

# రాష్ట్రపతికి కాలపరిమితులు నిర్దేశించొచ్చా?



న్యూఢిల్లీ: తమిళనాడు గవర్నర్ విషయంలో తీర్పుసందర్భంగా రాష్ట్రపతిని కూడా ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం తీరుపై రాష్ట్రపతి ముర్ము ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అధికారం మీకెవరు ఇచ్చారో చెప్పాలని స్పష్టం చేశారు. ఈ మేరకు పలు ప్రశ్నలను సంధించారు. శాసనసభలో ఆమోదించిన బిల్లులను పరిశీలన పేరుతో గవర్నర్లు, రాష్ట్రపతి నెలల తరబడి జాప్యం చేస్తుండటంపై ఇటీవల సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న రాష్ట్రపతి, గవర్నర్లు గడువులోగా బిల్లులు ఆమోదించాల్సిదేనని ధర్మాసనం ఆదేశించింది. అయితే, తాజాగా అత్యున్నత న్యాయస్థానం నిర్ణయాన్ని భారత ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము తీవ్రంగా ఖండించారు. ఈ ఆదేశాలు రాజ్యాంగం ప్రకారం ఎలా చెల్లుబాటు అవుతాయని సుప్రీంను ప్రశ్నిస్తూ 14 ప్రశ్నలను సంధించారు. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు రాష్ట్ర బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని తీర్పు వెలువరించింది. గడువులోగా ఆమోదించడమో, వెనక్కి తిప్పిపంపడమో ఏదొకటి చేయాలని స్పష్టం చేసింది. బిల్లులు ఆమోదించకపోతే ఎందుకనే కారణాలు కచ్చితంగా చెప్పాలని తెలిపింది. ఈ తీర్పు తర్వాత కూడా ఇలాగే చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని, రాజ్యాంగ అధికరణం 142 ప్రకారం గవర్నర్ల నిష్క్రియాపరత్వాన్ని న్యాయ సమీక్ష చేసేందుకు సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని జస్టిస్ జేబి పార్దివాలా, ఆర్ మహదేవన్ ధర్మాసనం వెల్లడించింది. అయితే, సుప్రీం ఇలా కాలపరిమితి విధించడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేది లేనప్పుడు ఈ తీర్పు ఎలా ఇవ్వగలరని రాష్ట్రపతి ముర్ము అత్యున్నత న్యాయస్థానాన్ని ప్రశ్నించారు. జస్టిస్ జేబి పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్ ఇచ్చిన 415 పేజీల తీర్పును సమీక్షించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1) కింద రాష్ట్రపతికి ఉన్న అరుదైన అధికారాలను ఉపయోగించి 14 ప్రశ్నలపై సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. నూతన సీజేఐగా జస్టిస్ బి.ఆర్.గవాయ్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రపతి ముర్ము ఈ తీర్పుపై స్పందించడం గమనార్హం. ఆర్టికల్ 200 కింద బిల్లును ప్రవేశపెట్టినప్పుడు గవర్నర్‌కు అందుబాటులో ఉన్న రాజ్యాంగ ఎంపికలు ఏమిటి? ఈ ఎంపికలను అమలు చేయడంలో గవర్నర్ మంత్రి మండలి సలహాకు కట్టుబడి ఉంటారా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ విచక్షణాధికారం వినియోగించడం న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ చర్యలను న్యాయపరంగా పరిశీలించడానికి ఆర్టికల్ 361 పై సంపూర్ణ నిషేధాన్ని విధిస్తారా? రాజ్యాంగం ప్రకారం కాలపరిమితి లేకపోయినప్పటికీ ఆర్టికల్ 200 కింద గవర్నర్లు తమ అధికారాలను వినియోగించు కునేటప్పుడు కోర్టులు గడువులు విధించవచ్చా, విధానాలను సూచించవచ్చా? ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి విచక్షణాధికారం న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందా? ఆర్టికల్ 201 ప్రకారం రాష్ట్రపతి విచక్షణాధికారం వినియోగించడానికి కోర్టులు కాలపరిమితిని, విధానపరమైన అవసరాలను నిర్ణయించగలవా?
గవర్నర్ రిజర్వ్ చేసిన బిల్లులపై నిర్ణయం తీసుకునేటప్పుడు రాష్ట్రపతి ఆర్టికల్ 143 కింద సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరాలా? ఒక చట్టం అధికారికంగా అమల్లోకి రాకముందు గవర్నర్, రాష్ట్రపతి ఆర్టికల్ 200, 201 ప్రకారం తీసుకునే నిర్ణయాలు న్యాయబద్ధమైనవేనా? ఆర్టికల్ 142 ద్వారా రాష్ట్రపతి లేదా గవర్నర్ వినియోగించే రాజ్యాంగ అధికారాలను న్యాయవ్యవస్థ సవరించగలదా లేదా అధిగమించగలదా?

# ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిలిపివేయాల్సిందే


న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ తర్వాత, భారత్‌కు అంతర్జాతీయ సమాజం నుంచి మంచి మద్దతు లభిస్తుందని భారత విదేశాంగమంత్రి ఎస్ జై శంకర్ అన్నారు. పహల్గామ్ దాడి తర్వాత, భారతదేశం సింధు జల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ నిర్ణయంపై మాట్లాడుతూ పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిలిపివేసే వరకూ ఈ ఒప్పందం నిలిపివేయబడుతుందన్నారు. ఈ క్రమంలో కశ్మీర్‌పై చర్చించాల్సిన ఒకే ఒక అంశం ఉందన్నారు. అది పాకిస్థాన్ అక్రమంగా ఆక్రమించిన భారత భూభాగాన్ని ఖాళీ చేయడం. దీని గురించి చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని జైశంకర్ మరోసారి స్పష్టం చేశారు.
కశ్మీర్ సమస్యపై ఎస్.జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో మూడో దేశం జోక్యం అవసరం లేదని, ఇది భారత్–పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక అంశమని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం పాకిస్థాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసినట్లు కేంద్రమంత్రి చెప్పారు. పాకిస్థాన్ సైన్యాన్ని కాకుండా,ఉగ్రవాద కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్నామని ముందే హెచ్చరించినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ, పాకిస్థాన్ ఈ సలహాను పట్టించుకోలేదన్నారు. భారతదేశంపై చేసిన దాడికి మా సైన్యం గట్టి ప్రతీకారం తీర్చుకుందన్నారు. శాటిలైట్ చిత్రాలు ఈ ఆపరేషన్‌లో పాకిస్థాన్‌కు జరిగిన భారీ నష్టాన్ని, భారతదేశానికి అతి తక్కువ నష్టాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయని జైశంకర్ గుర్తు చేశారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత సైన్యం తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిందన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత తీవ్రవాద రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రవాద సంస్థను నిషేధించాలని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్ డిమాండ్ చేసింది. ఈ సంస్థకు వ్యతిరేకంగా ఆధారాలను సమర్పించేందుకు భారత్ సిద్ధంగా ఉంది.

# స్వల్పంగా మెట్రో ఛార్జీల పెంపు

హైదరాబాద్: మెట్రో రైలు ప్రయాణించే ప్రయాణికులకు ధరలవాత మొదలయ్యింది. ధరలను పెంచుతూ.. నిర్ణయం తీసుకున్నారు. మెట్రో రైలు ఛార్జీలు పెంచుతున్నట్లు– హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గురువారం ప్రకటించింది. ఇకపై మెట్రో రైలు టికెట్ ధర కనిష్టంగా రూ.12 కాగా.. గరిష్టంగా రూ.75గా పెరగనుంది. ప్రస్తుతం మెట్రో రైలులో టికెట్ కనిష్ట ధర రూ. 10.. గరిష్టంగా రూ.60గా ఉంది. ఈ పెంచిన ధరలు మే 17వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సులువుగా ప్రయాణికులను ఈ మెట్రో రైలు గమ్యస్థానాలకు చేరుస్తుంది. అటు ఎల్ బీ నగర్ నుంచి ఇటు మియాపూర్ వరకు.. అలాగే ఇటు నాగోలు నుంచి అటు రాయదుర్గం వరకు ప్రయాణించే ఈ మెట్రో రైలు నగరవాసులను అతి కొద్ది కాలంలోనే ఆకట్టు–కుంది. ప్రతి రోజు ఈ రైళ్లలో లక్షలాది మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. నగరంలో భారీ వర్షం పడినప్పుడు.. ప్రయాణికులు ఈ మెట్రో రైళ్లను ఆశ్రయిస్తున్న సంగతి తెలిసిందే. అలాగే విశ్వ నగరం వేదికగా క్రికెట్ మ్యాచ్‌లు జరిగినప్పుడు.. మెట్రో ప్రత్యేక సర్వీసులను సైతం నడుపుతోంది. అయితే మెట్రో నష్టాల్లో నడుస్తున్న నేపథ్యంలో ఛార్జీల పెంపు ప్రతిపాదన గతంలోనే వచ్చింది. దీనిపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో నాడు ఛార్జీల పెంపు ప్రతిపాదనపై మెట్రో రైలు సంస్థ వెనకడుగు వేసింది. కానీ మెట్రో రైలు సేవల కారణంగా.. హైదరాబాద్ మెట్రో రైలు సంస్థకు భారీ నష్టం వాటిల్లుతోంది. దీంతో ఛార్జీల పెంపు అనివార్యమైందని తెలుస్తోంది. ఈ అంశంపై ఇప్పటికే రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు– సమాచారం. మరోవైపు హైదరాబాద్ మెట్రో రైలు భారీ నష్టాలతో నడుస్తుందని ఇప్పటికే ఎల్ అండ్ టీ సంస్థ ప్రకటించింది. ఈ నేపథ్యంలో మెట్రో ఛార్జీలు పెంపు అనివార్యమని స్పష్టం చేసింది. దీంతో మే 10వ తేదీ తర్వాత మెట్రో ఛార్జీలు పెంచుతామని ఇప్పటికే స్పష్టం చేసింది. అందులోభాగంగా మే 17వ తేదీ నుంచి ఈ ఛార్జీల పెంపు

వర్తిస్తుందని ఆ సంస్థ వెల్లడించింది. ప్రభుత్వం అందిస్తున్న మహిళలు ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించిన మహాలక్ష్మి పథకం వల్ల మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో మెట్రో రైలు నష్టాల బాటలో నడిచేందుకు ఇది ఒక కారణమని ఎల్ అండ్ టీ– సంస్థ ఇప్పటికే అభిప్రాయపడిన సంగతి తెలిసిందే. అయినా మెట్రోలో ప్రయాణించందుకు నగర వాసులు ఆసక్తి చూపుతున్నారు.

## యధాతథ స్థితి కొనసాగించకుంటే జైలుకెళ్లక తప్పదు



**న్యూఢిల్లీ:** హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? లేదా? అనేది స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. లాంగ్ వీకెండ్ చూసి ఎందుకు చర్యలు మొదలు పెట్టారని ధర్మాసనం మరోసారి ప్రశ్నించింది. నష్టాన్ని పూడ్చేందుకు తీసుకునే చర్యలను స్పష్టంగా చెప్పాలంది. కేంద్ర సాధికార సంస్థ దాఖలు చేసిన నివేదికపై కౌంటర్ దాఖలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది సమయం కోరారు. పర్యావరణానికి జరిగే నష్టాన్ని పూడ్చే చర్యలు చేపట్టకపోతే సీఎస్ సహా కార్యదర్శులు జైలుకు పోవాల్సి ఉంటుందని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా విజిల్ బ్లోయర్స్, విద్యార్థులపై కేసుల విషయాన్ని పలువురు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ కేసులు కొట్టివేయాలని అప్లికేషన్ దాఖలు చేసినట్లు– తెలపగా.. ఈ పిటిషన్‌తో కలిపి విచారించడం కుదరదని సీజేఐ స్పష్టం చేశారు. కావాలనుకుంటే వేరే పిటిషన్ దాఖలు చేసుకోవచ్చన్నారు.

# యాదాద్రిని దర్శించుకున్న సుందరాంగులు

## పోచంపల్లిలోనూ ఇక్కత్ చీరలపై మక్కువ

**యాదగిరిగుట్ట:** మిస్‌వరల్డ్ పోటీ కోసం హైదరాబాద్ చేరుకున్న అందగత్తెలు వివిధ ప్రాంతాలను సందర్శిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం సాయంత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ గెస్ట్‌హౌస్ నుంచి బ్యాటరీ వాహనాల్లో చేరుకున్న సుందరీమణులు అఖండ దీపారాధన మండపంలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి వెంట ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులు, జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఆలయ ఏఈవో భాస్కర్ తదితరులు ఉన్నారు. అక్టోపస్, తెలంగాణ స్పెషల్ పోలీస్, ఆలయ ఎస్పీఎఫ్ సిబ్బంది భద్రతను పర్యవేక్షించారు. టూరిజం విలేజ్‌గా గుర్తింపు తెచ్చుకున్న పోచంపల్లిని ఆఫ్రికా ఖండానికి చెందిన 25 దేశాల మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించారు. వారికి స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఇక్కత్ చీరల ప్రత్యేకత, తయారీ విధానాన్ని విదేశీ అతిథులు పరిశీలించారు. పలువురు భామలు స్వయంగా చీరలను నేసి సంబరపడ్డారు.

## ఈ అధికారం మీకెవరు ఇచ్చారు?

**న్యూఢిలీ:** తమిళనాడు గవర్నర్ విషయంలో తీర్పుసందర్భంగా రాష్ట్రపతిని కూడా ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం తీరుపై రాష్ట్రపతి ముర్ము ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అధికారం మీకెవరు ఇచ్చారో చెప్పాలని స్పష్టం చేశారు. ఈ మేరకు పలు ప్రశ్నలను సంధించారు. శాసనసభలో ఆమోదించిన బిల్లులను పరిశీలన పేరుతో గవర్నర్లు, రాష్ట్రపతి నెలల తరబడి జాప్యం చేస్తుండటంపై ఇటీవల సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది.
తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న రాష్ట్రపతి, గవర్నర్లు గడువులోగా బిల్లులు ఆమోదించాల్సిదేనని ధర్మాసనం ఆదేశించింది. అయితే, తాజాగా అత్యున్నత న్యాయస్థానం నిర్ణయాన్ని భారత ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము తీవ్రంగా ఖండించారు. ఈ ఆదేశాలు రాజ్యాంగం ప్రకారం ఎలా చెల్లుబాటు అవుతాయని సుప్రీంను ప్రశ్నిస్తూ 14 ప్రశ్నలను సంధించారు. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు రాష్ట్ర బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని తీర్పు వెలువరించింది. గడువులోగా ఆమోదించడమో, వెనక్కి తిప్పిపంపడమో ఏదొకటి చేయాలని స్పష్టం చేసింది. బిల్లులు ఆమోదించకపోతే ఎందుకనే కారణాలు కచ్చితంగా చెప్పాలని తెలిపింది. ఈ తీర్పు తర్వాత కూడా ఇలాగే చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని, రాజ్యాంగ అధికరణం 142 ప్రకారం గవర్నర్ల నిష్క్రియాపరత్వాన్ని న్యాయ సమీక్ష చేసేందుకు సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని జస్టిస్ జేబి పార్దివాలా, ఆర్ మహదేవన్ ధర్మాసనం వెల్లడించింది. అయితే, సుప్రీం ఇలా కాలపరిమితి విధించడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేది లేనప్పుడు ఈ తీర్పు ఎలా ఇవ్వగలరని రాష్ట్రపతి ముర్ము అత్యున్నత న్యాయస్థానాన్ని ప్రశ్నించారు. జస్టిస్ జేబి పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్ ఇచ్చిన 415 పేజీల తీర్పును సమీక్షించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1) కింద రాష్ట్రపతికి ఉన్న అరుదైన అధికారాలను ఉపయోగించి 14 ప్రశ్నలపై సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు.

# పాక్ అణ్వాయుధాల గుట్టు తేల్చాలి



న్యూఢిల్లీ: బాధ్యతలేని, దుష్ట పాకిస్థాన్ వద్ద అణ్వాయుధాలు ఉండడం ఎంత వరకు క్షేమం అని ప్రపంచ దేశాల్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశ్నించారు. కాశ్మీర్‌లో పర్యటించిన సందర్భంగా శ్రీనగర్‌లోని బాదామి బాగ్ కంటోన్మెంట్‌లో గురువారం ఆయన మాట్లాడారు. బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న పాకిస్థాన్ వద్ద న్యూక్లియర్ ఆయుధాలు ఉండడం ఎంత వరకు సమంజసం అని రాజ్‌నాథ్ అడిగారు. అంతర్జాతీయ అణు ఇంధన ఏజెన్సీ .. పాకిస్థాన్ అణ్వాయుధాలను తన ఆధీనంలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో జరిగిన దాడిలో.. కిరానా హిల్స్ సమీపంలోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌ను భారతీయ వైమానిక దళాలు దాడి చేశాయి. అయితే ఆ ఎయిర్‌బేస్ వద్ద న్యూక్లియర్ వార్‌హెడ్స్‌ను పాకిస్థాన్ దాచిపెట్టినట్లు తెలుస్తోంది. దాడి జరగడం వల్ల ఆ న్యూక్లియర్ వార్‌హెడ్స్ నుంచి అణుధార్మికత రిలీజ్ అవుతున్నట్లు– ప్రచారం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో శ్రీనగర్ పర్యటనలో రక్షణ మంత్రి తన ప్రసంగంలో ఆ అంశాన్ని ప్రస్తావించారు. పెహల్గామ్ దాడి తర్వాత జమ్మూకశ్మీర్ ప్రజల్లో పాకిస్థాన్, ఉగ్రవాదులపై ఆగ్రహం వ్యక్తం అయ్యిందని, జమ్మూకశ్మీర్ ప్రజలకు సెల్యూట్ చేస్తున్నానని, శుత్రవులను నాశనం చేసిన శక్తి ఇక్కడ ఉందని, పాకిస్థానీ చౌకీలు, బంకర్లను ధ్వంసం చేసిన తీరుతో శత్రుదేశం షాక్‌కు గురైందన్నారు. కిష్టమైన పరిస్థితుల్లో ఇక్కడ మీతో ఉండడం గర్వంగా భావిస్తున్నానని, ఆపరేషన్ సింధూర్ సమయంలో మీరు చేసిన పని పట్ల దేశం గర్వంగా ఉందన్నారు. రక్షణ మంత్రి కన్నా ముందు తాను దేశ పౌరుడినని, ఓ మంత్రిగానే కాకుండా, ఓ పౌరుడిగా ధన్యవాదాలు చెబుతున్నట్లు రాజ్‌నాథ్ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో పర్యటిస్తున్న రాజ్‌నాథ్‌కు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది స్వాగతం పలికారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. ఉగ్ర శిబిరాలు ఎక్కడ ఉన్నా నాశనం చేస్తామని చెప్పారు. –టె–ర్రరిస్టులతో పోరాడి ప్రాణత్యాగాలు చేసిన జవాన్లకు శిరస్సు వంచి నివాళులర్పిస్తున్నట్లు– పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనేది కేవలం ఒక పేరు మాత్రమే కాదని.. అదొక కమిట్‌మెంట్ అని పేర్కొన్నారు. భారత్‌పై ఉగ్రదాడి జరిగితే.. దానిని యుద్ధ చర్యగానే పరిగణిస్తామన్నారు. మన దళాలు అద్భుతంగా పోరాడుతున్నాయని పేర్కొన్నారు. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా వారి మధ్య ఉన్నందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి మృతులకు ఆయన నివాళు లర్పించారు. ఇక ఈ పర్యటనలో భాగంగా పాకిస్థాన్ షెల్లింగ్‌లో దెబ్బతిన్న ప్రాంతాలను ఆయన సందర్శించారు. ఇక మన దళాల సంసిద్ధతను ఆయన పర్యవేక్షించనున్నారు. దీనిలోభాగంగా చినార్ కోర్ ప్రధాన కార్యాలయాన్ని ఆయన సందర్శించి.. ఆర్మీ, వాయుసేన సిబ్బందితో మాట్లాడనున్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ మంత్రి జమ్మూకశ్మీర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. అంతకుముందు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కూడా జమ్మూకశ్మీర్‌లోనే పర్యటించారు. ఆయన నేడు చినార్‌కోర్‌లోని డాగర్స్ డివిజన్‌లోని అన్ని ర్యాంకుల అధికారులతో సమావేశమయ్యారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సరిహద్దుల వద్ద నిర్భయంగా, అప్రమత్తంగా ఉన్నారని అభినందించారు.

వేగుచుక్క

# ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను సందర్శించిన కలెక్టర్.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, మే 15**

: రాష్ట్ర విద్యా శాఖ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం సందర్శించారు. జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో కరిక్యులర్ అండ్ థెరపిక్ స్ట్రాటజీస్ ఫర్ సీడబ్ల్యూఎస్ఎన్ (చైల్డ్ విత్ స్పెషల్ నీడ్) అంశంపై ఐదు రోజుల శిక్షణ తరగతులు కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా శిక్షణ తరగతులను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, బోధనా సామర్థ్యాలను మెరుగుపర్చే దిశగా ఉపాధ్యాయులకు తర్ఫీదు ఇస్తున్న తీరును పరిశీలించారు. ప్రత్యేకించి గణితం, ఆంగ్లం బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తున్న అంశాల గురించి స్టేట్



రిసోర్స్ పర్సన్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో, ఆకట్టుకునే విధంగా పాఠాలను ఎలా బోధించాలి, అభ్యసన సామర్థ్యాలను ఎలా పెంపొందించాలి అనే దానిపై అందిస్తున్న శిక్షణను కలెక్టర్ ఆయా తరగతి గదులను సందర్శించి నిశితంగా పరిశీలన జరిపారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల తీసుకోవాల్సిన ప్రత్యేక జాగ్రత్తల గురించి స్టేట్ రిసోర్స్ పర్సన్లు అవగాహన కల్పించారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని, నేర్చుకున్న అంశాలను తరగతి గదులలో పాటిస్తూ విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను బోధించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధ్యాయులకు హితవు పలికారు. విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా భావిస్తూ, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులకు కల్పించిన సదుపాయాలను పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఇతర అధికారులు ఉన్నారు.

# ఎన్ జిఎస్"లో విద్యార్థులకు ఘనంగా సన్మానం.



**సీబీఎస్ఈ పది ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించినందుకు అభినందన.**

**పాల్గొన్న నవ్య భారతి గ్లోబల్ పాఠశాల చైర్మన్ సంతోష్ కుమార్, కరస్పాండెంట్ శ్రీదేవి.**



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మే 15:**

సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన నవ్య భారతీ గ్లోబల్ పాఠశాల విద్యార్థులను యాజమాన్యం గురువారం ఘనంగా సన్మానించారు. సుహావి బన్సల్ 490/ 500 మార్కులు సాధించి తెలంగాణ టాపర్గా నిలువగా, బాసెట్టి తన్మై 466/500 హరిజిత్ భౌమిక్ 460/500 మంచెర్ల నిహాన్ రెడ్డి 456 /500 పార్వా లాస్య 444/500 ఉత్తమ మార్కులు సాధించారు. దీనితో విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, నవ్య భారతి గ్లోబల్ పాఠశాల చైర్మన్ సంతోష్ కుమార్, కరస్పాండెంట్ శ్రీదేవి లు శాలువా, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభకు తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల మార్గనిర్దేశనమే కారణమని కొనియాడారు. బోధనా విధానంలో ప్రతి విద్యార్థికి వ్యక్తిగత శ్రద్ధ, వారిలోని ప్రతిభను గుర్తించి, పద్ధతిగా తయారుచేసే విధానం ఉందనీ, ప్రత్యేకంగా ఉపాధ్యాయులు రోజు వారి హోమ్ వర్క్‌లను పర్యవేక్షించడం, మాక్ టెస్ట్‌లతో సమగ్ర ప్రిపరేషన్ చేయించటం తోనే ఈ ఘన విజయం సాధించామని తెలి పారు. ఈ విజయాలు అందరికీ ప్రేరణనిస్తా యని,

తద్వారా విద్యార్థులు రాబోయే సంవత్సరాల్లో అద్భుత ఫలితాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంటోనీ, హెచ్ఆర్ లత, వైస్ ప్రిన్సిపాల్ సరిత, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుంది.

**ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ.**

**ఇందిరమ్మ ఇళ్ల కు శంకుస్థాపన.**

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, మే 15:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని, అందులో భాగంగానే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతున్నదని రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, ఒబిసి, మైనారిటీ సంక్షేమ శాఖల సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. గురువారం కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మార్కవుట్, భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారంలోకి రాకముందు ప్రస్తుత ముఖ్యమంత్రి అప్పటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కామారెడ్డి నుండి రాజంపేట వరకు పాదయాత్ర చేసిన సమయంలో నిరుపేదలైన ఇల్లు కూలిపోయిన చిట్యాల రాజమణి, బిక్కునూరి లక్ష్మి లకు ఇళ్లు కట్టిస్తామని ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన పిమ్మట 28.1.2025 న స్పెషల్ కేసు కింద ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని



తెలిపారు. కేవలం ఇద్దరికీ మాట ఇచ్చి ముగ్గురికి బిక్కునూరి రేఖ శ్రీకాంత్ లకు కూడా ఇల్లు కట్టిస్తామని తెలిపారు. శాసన మండలి ఎన్నికల కోడ్ రావడం వలన ఆలస్యమైందని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలు అయిన తర్వాత తాను స్వయంగా లేదా వర్చువల్ ద్వారా గృహప్రవేశం నకు హాజరవుతానని ముఖ్యమంత్రి చెప్పినట్లు తెలిపారు. నియోజక వర్గంలో ఇప్పటివరకు 3028 ఇండ్లు నిరుపేదలకు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లక్ష్మీ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్, ఆర్డీఓ వీణ, తహసీల్దార్ జనార్ధన్, ఎంపీడీఓ ఎలిజబెత్ రాణి, ఇతర శాఖల అధికారులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైద్యునికి చిరంజీవి అభిమాన సంఘం సన్మానం.



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మే 15:**

నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు, శ్రీ విష్ణు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ బొద్దుల రాజేంద్ర ప్రసాద్ ను మెగాస్టార్ చిరంజీవి అభిమాన సంఘం ఘనంగా సన్మానించింది. ఉత్తమ వైద్య సేవలను గుర్తించి రాజ్ న్యూస్ ఆయనకు ఇటీవల విస్సా హెల్త్ ఎక్స్ పురస్కారానికి ఎంపిక చేసింది. హైదరాబాదులో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ పురస్కారం అందుకున్న సందర్భంగా ఆయనను గురువారం మెగాస్టార్ చిరంజీవి అభిమాన సంఘం ఘనంగా సన్మానించింది. శ్రీవిష్ణు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో జరిగిన కార్యక్రమంలో

చిరంజీవి అభిమాన సంఘం జిల్లా సలహాదారులు బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ, వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని అన్నారు.వైద్య రంగంలో విశిష్ట సేవలందిస్తున్న జిల్లాకు చెందిన డాక్టర్ రాజేంద్రప్రసాద్ కు విస్సా ఎక్స్ హెల్త్ పురస్కారం దక్కడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శి బింగి మోహన్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గుండ సంతోష్, చిరంజీవి అభిమాన సంఘ నాయకులు శ్రీధర్, నవీన్, శంకర్ ,రమేష్, పాల్గొన్నారు

# గాండ్ల పట్టణ సంఘం భవనం ప్రారంభం.

## - ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మే 15:**

సిర్నాపల్లి గడి గాండ్ల పట్టణ సంఘం రెండొవ అంతస్థును అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ, నూడా చైర్మన్ కేశ వేణు తో కలిసి గురువారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు, ఇందూర్ పట్టణ గాండ్ల సంఘం రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచేవిదంగా ఐక్యమత్యంతో అంచలంచలుగా ఎదగడం అభినందనీయం అన్నారు. గాండ్ల పట్టణ సంఘం రెండవ అంతస్తుకు ఎస్డిఎఫ్ కింద 5 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా సంఘం అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

**నిధుల మంజూరులో కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష.**

తాను ఎమ్మెల్యేగా గెలిచి దాదాపు రెండు ఏండ్లు కావొస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఎమ్మెల్యే నిధులు కూడా మంజూరు చేయలేదని ధన్ పాల్ ఆవేదన వ్యక్తం అన్నారు.



నియోజకవర్గం అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కలిసి రావడానికి సిద్ధంగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపుతుందని అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ అర్బన్ నియోజకవర్గంపై ప్రత్యేక చొరవ తీసుకొని స్పెషల్ ఫండ్ మంజూరు చేయాలనీ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో గాండ్ల పట్టణ సంఘం అధ్యక్షులు అశోక్, నాగరాజు, నూడా చైర్మన్ కేశవేణు, నరాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ దొంగల ముఠ అరెస్టు.

**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్, మే 15:**

నిజామాబాద్ జిల్లా లోనిఆర్మూర్ పోలీస్ స్టేషన్‌పరిధితో పాటు నిర్మల్, జగిత్యాల జిల్లాలలో చైన్ స్నాచింగ్ కు పాల్పడే మహారాష్ట్ర కు చెందిన దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. వీరి వద్ద నుంచి 18 లక్షల విలువ గల 12.2 తులాల బంగారం, ఒక ట్రాక్టర్, రెండు మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లో గురువారం జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మోటార్ సైకిల్ ల వెనకాల కూర్చున్న మహిళలను టార్గెట్ చేసుకొని, ఆటో వెనకాలే వెళ్లి మహిళల మెడలో నుంచి బంగారు గొలుసులను తెంపుకొని పరారయ్యే చైన్ స్నాచింగ్ దొంగల ముఠాను గురువారం 44 వ జాతీయ రహదారిపై పెర్కిట్ వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా బోకర్ తాలూకా పొంనాల గ్రామానికి చెందిన శ్రీనివాస్ సాహెబ్ రావు పీటేవాడ్, గోరే కేశవ్ సురేష్, పురుబాజీ బాలాజీ ఇర్లేవాడ్, నిర్మల్ జిల్లా తల్వాడ గ్రామానికి చెందిన ఎలిశెట్టి శ్రీనివాస్, మహారాష్ట్రకు చెందిన రాజు, అప్పారావు పీటేవాడ్ లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్టు తెలిపారు. మరో ఇద్దరు
విజయ్, దండేవాడ్ బాబు పరారీలో ఉన్నట్లు వివరించారు. వీరు ఏడుగురు కలిసి నిర్మల్ జిల్లా మంజులాపూర్ గ్రామానికి వలస వచ్చి కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నా రన్నారు. కూలి పని చేయగా వచ్చిన డబ్బులతో కుటుంబ పోషణ సరిపోక జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు



చేస్తున్నారన్నారు. దొంగ లించిన హీరో స్పెండర్ బైక్, బుల్లెట్ బైక్ పై తిరుగుతూ ఆటోలో వెనకాల కూర్చున్న మహిళలను టార్గెట్ చేసుకొని వారి మెడలో నుంచి బంగారు గొలుసులను తెంపుకొని పరారయ్యే వారన్నారు. వీరు ఆర్మూర్ ప్రాంతంలో రెండు, ముప్కల్ ఒకటి, సారంగాపూర్ మండలంలో రెండు, బైంసా మండలంలో ఒకటి, జగిత్యాల జిల్లా మెట్ ల్లిలో ఒకటి, జక్రాన్ పల్లి మండలంలో దొంగతనం ప్రయత్నం చేసి ట్రాక్టర్ ను దొంగతనం చేశారన్నారు. వీరు చేసిన వరుస దొంగతనాల వలన పోలీసులు నిఘా పెట్టడంతో మహారాష్ట్రలోని ఉమ్రి గ్రామానికి పారిపోయి సెల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసుకుని అక్కడే ఉన్నారన్నారు.
గురువారం రెండు బైకులపై తిరిగి దొంగతనం చేయడానికి ఆర్మూర్ వైపునకు

**12 తులాల బంగారం, ట్రాక్టర్, రెండు బైక్ లు స్వాధీనం. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి.**

రాగా పెర్కిట్ బైపాస్ దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా పట్టుకోవడం జరిగిందని, వీరు దొంగతనాలు చేసినట్లు అంగీకరించారన్నారు. వీరి వద్ద నుంచి 14 గ్రాముల పుస్తెలతాడు, 10 గ్రాముల బంగారు చైన్, 23 గ్రాముల బంగారు గొలుసు, 10 గ్రాముల గుండ్ల పేరు, ఐదు గ్రాముల పుస్తెల గుండ్ల పేరు, 60 గ్రాముల మూడు బంగారు గొలుసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి ఒక ట్రాక్టర్ తోపాటు రెండు బైక్ లను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. చాకచక్యంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిని సిపి అభినందించారు. ఈ సమావేశంలో ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్, ఆర్మూర్ రూరల్ సిఐ శ్రీధర్ రెడ్డి,ఎస్సై రజనీకాంత్, ఆర్మూర్ పోలీస్ స్టేషన్ క్రైమ్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# శాంతి మంత్రాలకు చింతకాయలు రాలవు!

భారత్‌తో యుద్ధం గెలిచామని తమ సొంత ప్రజలను నమ్మించేందుకు పాక్ చేయని ప్రయత్నం లేదు. చివరకు విజయోత్సవాలను కూడా నిర్వహించుకుంది. ట్రంప్ కూడా తనవల్లనే యుద్ధం ఆగిందని ప్రచారం చేసుకుంటున్నారు. ప్రచార కండూతి ఇద్దరిలోనూ కనిపిస్తోంది. అయితే ఇందులో ఏది నిజమో భారత్‌ను చూస్తే తెలుస్తుంది. పాక్ ఎందుకు కాళ్లబేరానికి వచ్చిందో చెప్పాలి. ప్రపంచాన్ని బెదిరించి పబ్బం గడుపు కునే దుస్థితిలో ట్రంప్ ఉన్నారు. అడుక్కుతినే దుస్థితిలో పాక్ ఉంది. పాక్ ముందు నుంచి నిజాయితీ ఉన్ దేశంగా పేరు సంపాదించుకోలేదు.యుద్ధాన్ని తానే ఆపానని ఓ వైపు డొనాల్డ్ ట్రంప్ ప్రచారం చేసుకుం టుంటే...మరో వైపు పాకిస్తాన్ తామే యుద్ధంలో గెలిచామని ప్రచారం చేసుకుంటోంది. డొనాల్డ్ ట్రంప్, పాకిస్తాన్‌లు చేసుకుంటున్న ప్రచారంపై అమెరికాతో సహ ప్రపంచ దేశాలు నివ్వెరపోయి చూస్తున్నాయి. భారత్ దెబ్బకు దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయిన పాక్..నిజాయితీగా బతకాలన్న ఆలోచన చేయడం లేదు. ఇండియా పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం కాల్పులు మొదలైన మూడు రోజులకే ముగిసిన సంగతి తెలిసిందే. ఎందుకు ముగిసాయన్నది పాక్‌కు బాగా తెలుసు. భారత్ కొట్టిన దెబ్బకు పాక్ కూసాలు కదిలిపోయాయి. మిస్సైల్స్, డ్రోన్ల దాడి కారణంగా భారీ ఆస్తినష్టం సంభవించింది. ఒకరకంగా పాక్‌పై కోలుకోలేని దెబ్బ పడింది. యుద్ధం ఇలాగే కొనసాగితే దేశం సర్వ నాశనం అవుతుందని పాక్ భావించింది. వెంటనే కాళ్ల బేరానికి వచ్చింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సాయంతో కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీంతో కాల్పుల కొనసాగింపు ఆగిపోయింది. అయితే భారత్ మాత్రం ఆపరేషన్ సింధూర్ నిలిచి పోయిందని, ఎప్ఉడైనా కొనసాగుతుందని గట్టిగా హెచ్చరించింది. మోడీ జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం తరవాత దేశంతో పాటు, ప్రపంచానికి కూడా భారత్ సత్తా ఏమిటో మరోమారు తెలిసిపోయింది. ఇండియా దెబ్బకు తోకుముడిచిన కుక్కలా పాకిస్తాన్ బిక్కచచ్చిపోయింది. దాడులు, కాల్పుల విరమణ కోసం పరుగులు తీసింది. యుద్ధంలో పాకిస్తాన్ దారుణంగా దెబ్బతింది. ఇండియా డిప్లమేటిక్‌గా.. మిలటరీ పరంగా విజయం సాధించింది. ఇండియా ఎందుకు విజయం సాధించిందనే దానికి పటిష్టమైన నాయకత్వం, మిటిటరీ ఆధునీకరణ అని చెప్పక తప్పదు. గత కొన్ని వేల సంవత్సరాలుగా పరాయి పాలనలో మగ్గిన భారత్ స్వయం సమృద్ధి సాధించి, సైనికంగా బలోపేతం అయ్యింది. ఎదుటి వారు దాడిచేస్తే దెబ్బ కొట్టాల్సిందేనన్న లక్ష్యంతో పనిచేస్తోంది. చెంపకుచెంప కాదు...కాల్లు విరగ్గొడతామన్న ధైర్యాన్ని చూపిస్తోంది. ఈ విషయం పాకిస్తాన్‌కే బాగా తెలుసు. వరుసగా ఉగ్రదాడులతో భారత్‌ను దెబ్బకొట్టాలని చూసిన పాక్ ఇప్పుడు దెబ్బతింది. ఇక జీవితంలో మరువలేని అనుభవాన్ని సంపాదించింది. ఇకనుంచి ఉగ్రదాడులకు దాడులతోనే భారత్ సమాధానం చెబుతుందన్న విషయం ప్రధాని మోడీ స్పష్టం చేశారు.




# అణగారిన వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత

**ఆ భయంతోనే కులగణనకు మోడీ అంగీకారం బీహార్పర్యటనలో రాహుల్ విమర్శలు**

**పాట్నా:**దేశంలో అణగారిన వర్గాల నుంచి వ్యతిరేకత ఎదురవుతుందనే భయంతోనే ప్రధాని మోదీ కులగణనకు అంగీకరించారని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. వెనుకబడిన వర్గాల తరఫున పోరాడుతున్న ప్రతిపక్షానికి ప్రధాని భయపడ్డారని అన్నారు. బిహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సమావేశంలో మిథిలా యూనివర్సిటీ- విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కేవలం 5శాతం మంది ప్రజల ప్రయోజనాల కోసమే మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దళితులు, ఓబీసీలు, ఆదివాసీలకు ఈ ప్రభుత్వంలో స్థానం లేదని, కార్పొరేట్ వ్యక్తులకే మోదీ గవర్నమెంట్ వత్తాసు పలుకుతోందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో చేపట్టిన విధంగా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని, ప్రైవేటు- కళాశాలలు, యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కోసం కేటాయించిన నిధులను విడుదల చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం మెడలు వంచైనా వీటిని సాకారం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.తాను ఇక్కడికి రాకుండా అడ్డుకునేందుకు స్థానిక నేతలు, అధికారులు ఎంతో ప్రయత్నించారని అన్నారు. అన్ని అడ్డంకుల్నీ అధిగమించి వచ్చానని చెప్పారు. ఈ ఏడాది చివర్లో బిహార్ శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో

కాంగ్రెస్ పార్టీ ఇప్పటి నుంచే ఎన్నికల వ్యూహాలను అమలు చేస్తోంది. అందులో భాగంగానే బిహార్‌లో యువతతో మమేకమయ్యేందుకు తలపెట్టిన 'శిక్షా న్యాయ్ సంవాద్' కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ ప్రారంభించారు.



# RRR మించి 'పెద్ది'..

బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దు కుంటున్న ఈ పాన్ ఇండియా చిత్రం 'రంగస్థలం' కంటే గొప్పగా ఉంటుందని చెర్రీ ధీమా వ్యక్తం చేశారు. లండన్‌లో అభిమానులతో మాట్లాడుతూ 30 శాతం షూటింగ్ పూర్తయిందని, మిగతా భాగం మరింత అద్భుతంగా ఉంటుందని తెలిపారు. జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమా 2026 మార్చి 27న విడుదల కానుంది.

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం 'పెద్ది' అనే సినిమాలో నటిస్తున్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఈ పాన్ ఇండియా మూవీ తెరకెక్కుతోంది. వచ్చే ఏడాది సమ్మర్ సీజన్ లో రిలీజ్ కాబోతున్న ఈ చిత్రంపై మెగా అభిమానులు భారీ ఆశలు పెట్టుకున్నారు. ఎందుకంటే తర్వాత చెర్రీకి సరైన హిట్టు పడలేదు. తండ్రితో కలిసి నటించిన 'ఆచార్య'.. శంకర్ డైరెక్షన్ లో చేసిన 'గేమ్ ఛేంజర్' సినిమాలు డిజాస్టర్లుగా మారాయి.

ఈసారి కచ్చితంగా బ్లాక్ బస్టర్ కొట్టాల్సిన తరుణంలో, 'పెద్ది' సినిమాపై చరణ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసారు. రామ్ చరణ్ ఇటీవల లండన్ వెళ్లిన సంగతి తెలిసిందే. మేడం టుస్సాడ్స్ మ్యూజియంలో తన మైనపు విగ్రహ ఆవిష్కరణ కోసం మెగా ఫ్యామిలీని వెంటబెట్టుకొని వెళ్లారు. అక్కడ చిరు, 'చిరుత'కి ఘన స్వాగతం లభించింది. ఈ ఉత్సాహంలో ఫ్యాన్స్ మీట్ లో చెర్రీ మాట్లాడుతూ 'పెద్ది' సినిమాకి సంబంధించిన కీలక అప్డేట్స్ పంచుకున్నారు. ఇప్పటికే ముప్పై శాతం షూటింగ్ కంప్లీట్ అయిందని తెలిపారు. ఇది 'రంగస్థలం' సినిమా కంటే పెద్దదిగా, మరింత బెటర్ గా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. అంతేకాదు 'రాసిపెట్టుకోండి' అని చరణ్ స్టేట్మెంట్ ఇచ్చేసారు.

రామ్ చరణ్ మాట్లాడుతూ.. "రంగస్థలం, సినిమాల కన్నా చాలా ఎగ్జైటెడ్ గా ఉన్నాను. ఇది నేను మామూలుగా అన్ని సినిమాలకు చెప్పను.. మీరు కచ్చితంగా రాసిపెట్టుకోండి.. షూటింగ్ 30 శాతం పూర్తయింది. మిగతా 70 శాతం కోసం వెయిట్ చేయండి. ఇంకా చాలా చాలా బాగుంటుంది" అని అన్నారు. లండన్ వేదికగా చెర్రీ చెప్పిన మాటలు ఈ సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేస్తున్నారు. ఇంత కాన్ఫిడెంట్ గా చెబుతున్నాడంటే, సినిమా నెక్స్ట్ లెవల్ లో ఉంటుందని ఫిక్స్ అయిపోయారు. బాక్సాఫీస్ రికార్డులను బ్రేక్ చేయడం గ్యారంటీ అని కామెంట్స్ చేస్తున్నారు. 'పెద్ది' అనేది ఉత్తరాంధ్ర రూరల్ బ్యాక్ డ్రాప్ లో రూపొందు తున్న ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా. 'రంగస్థలం' తర్వాత రామ్ చరణ్ ఈ జోనర్ లో చేస్తున్న సినిమా ఇది. ఇందులో ఊర మాస్ లుక్ లో కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్, గ్లింప్స్ కి హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. క్రికెట్ బ్యాట్ తో చెర్రీ కొట్టిన ఫస్ట్ షాట్ యూట్యూబ్ ను షేక్ చేసింది. బుచ్చిబాబు ఏదో గట్టిగానే ప్లాన్ చేస్తున్నాడనే నమ్మకాన్ని కలిగించింది. ఇప్పుడు చరణ్ సైతం ఈ సినిమాపై హైప్ ఎక్కిస్తున్నారు. ఏకంగా రంగస్థలం సినిమాల కన్నా ఎగ్జైటెడ్ గా ఉన్నానని చెబుతున్నారు.

'పెద్ది' చిత్రంలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. కన్నడ నటుడు శివ రాజ్ కుమార్, మీర్జాపూర్ మున్నా భయ్యా దివ్యేన్దు, జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. రెహమాన్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట్ సతీష్ కిలారు భారీ బడ్జెట్ తో ఈ మూవీని నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ కూడా నిర్మాణంలో భాగం పంచుకుంటున్నాయి. 2026 మార్చి27న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది.



# హిట్ 3 సినిమాకి నష్టాలు..

నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో వచ్చిన 'హిట్ 3' సినిమా నిర్మాతలు రూ.100 కోట్ల వసూళ్లు అంటూ ప్రకటించినా.. వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉందని ఈస్ట్ గోదావరి డిస్ట్రిబ్యూటర్ సత్యనారాయణ తెలిపారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... మొదటి నాలుగు రోజులు ఓపెనింగ్స్ బాగున్నా, ఎనిమిదో రోజుకు కలెక్షన్లు పడిపోయాయని, ఈ సినిమాతో తమకు రూ.50 లక్షల నష్టం వచ్చిందని చెప్పారు. భారీ బడ్జెట్లు, పాన్ ఇండియా హంగామా వల్ల థియేటర్ల పరిస్థితి దయనీయంగా మారిందని వ్యాఖ్యానించారు. స్టార్ హీరోల సినిమాలు రేర్‌గా రావడంతో థియేటర్లు నష్టాల బాట పట్టాయని చెప్పారు.

నేచురల్ స్టార్ నాని, శైలేష్ కొలను డైరెక్షన్లో వచ్చిన 'హిట్ 3' మంచి టాక్ తెచ్చుకుని బాక్సాఫీస్ వద్ద హిట్ అయిన సంగతి తెలిసిందే. కేవలం నాలుగు రోజుల్లోనే రూ.100 కోట్ల కలెక్షన్లు సాధించినట్లు నిర్మాతలు ప్రకటించారు. దీంతో నాని ఖాతాలో మరో బ్లాక్‌బస్టర్ పడినట్లయింది. నాని కూడా ఓ పక్క భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో సక్సెస్ మీట్ పెట్టడం వివాదాస్పదమైంది. పాకిస్థాన్ కారణంగా ఇండియాలో ఒక సినిమా ఈవెంట్ క్యాన్సిల్ అయిందన్న అపవాదు రాకూడదనే తాము సక్సెస్ మీట్ నిర్వహిస్తున్నామంటూ నాని చేసిన వ్యాఖ్యలు నెటిజన్ల ఆగ్రహానికి కారణమైంది. ఏదిఏమైనా నాని ఖాతాలో మరో రూ.100 కోట్ల సినిమా చేరిందని ఆయన ఫ్యాన్స్ సంబరపడి పోయారు. అయితే నిజంగానే హిట్ 3 హిట్టు కొట్టిందా.. డిస్ట్రిబ్యూటర్లకు, ఎగ్జిబిటర్లకి, థియేటర్ల నిర్వాహకులకు లాభాలు పంచిందా.. అంటే సమాధానం చెప్పడం కష్టంగా మారింది. సినీ రంగంతో ఎంతో అనుబంధమున్న ఈస్ట్ గోదావరి జిల్లా డిస్ట్రిబ్యూటర్ సత్యనారాయణ తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో 'హిట్ 3' సినిమా పరువు తీసేశారు. రూ.వందల కోట్ల కలెక్షన్లు అంటూ ఫేక్ ప్రచారాలు చేసుకునే నిర్మాతలకు ఆయన మాటలు చెంపపెట్టులా ఉన్నాయి. ' హిట్ 3కి నాలుగు రోజులు ఓపెనింగ్స్ బాగానే వచ్చాయి. అందువల్ల మాకు రెంట్ వర్కౌట్ అయింది. కరెక్ట్‌గా ఎనిమిదో రోజు పెద్దగా కలెక్షన్లు రాలేదు. కానీ డిస్ట్రి బ్యూటర్ రెంట్ కాల్యుకేట్ చేయమంటాడు. ఆ సినిమా వల్ల మా ఒక్కరికే రూ.50లక్షల నష్టం వచ్చింది. ఇండస్ట్రీలో ప్రస్తుతం పరిస్థితులు ఏమాత్రం బాగోలేదు. 100 సినిమాలు రిలీజ్ అయితే అందులో పది సినిమాలు కూడా హిట్ కావడం లేదు. పెద్ద హీరోలేమో రెండు మూడేళ్లకు ఓ సినిమా చేస్తున్నారు. గతంలో సూపర్‌స్టార్ కృష్ణ లాంటి వాళ్లు నెలకి రెండు సినిమాలు రిలీజ్ చేసేవారు. అప్పుడు థియేటర్ల నిర్వాహకులు పండగ చేసుకునేవారు. ఇప్పుడేమే పెద్ద హీరోల సినిమాలు ఎప్పుడొస్తాయో తెలియని పరిస్థితి నెలకొంది. కాకినాడ లాంటి అర్బన్ సెంటర్లలో ఒక థియేటర్ రన్ చేయాలంటే కరెంట్, సిబ్బంది జీతాలు, ఇతర ఖర్చులన్నీ కలుపుకుని రూ.5లక్షల వరకు అవుతుంది. పెద్ద హీరోల సినిమా నెలకి ఒక్కటి కూడా రావడం లేదు. ఇలాంటప్పుడు మా పరిస్థితి ఏంటి' అని చెప్పుకొచ్చారు సత్యనారా యణ.'సినీ ఇండస్ట్రీలో 1980 వరకు పర్సంటేజ్ విధానం ఉండేది. ఆ టైమ్‌లో బయ్యర్, ఎగ్జిబిటర్, ప్రొడ్యూసర్ అంతా హ్యాపీగా ఉండే వాళ్లు. ఆ తర్వాత రెంట్ సిస్టమ్ పెట్టారు. అప్పు డు కూడా ఎగ్జిబిటర్ హ్యాపీయే. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో పాన్ ఇండియా అంటూ ఒక్కో హీరోని మూడేసి సంవత్సరాలు బ్లాక్ చేసేస్తున్నారు. బడ్జెట్ విపరీతంగా పెంచేస్తూ ఇండస్ట్రీని నాశనం చేస్తున్నారు. ప్రస్తుతం ఇండస్ట్రీలో పెద్ద హీరోలు, టెక్నీషియన్లు తప్ప ఎవరూ బాగుపడటం లేదు' అన్నారు సత్యనారాయణ.




# లేడీ ఓరియెంటెడ్ సబ్జెక్ట్‌తో...



రచయితగా ఎన్నో సూపర్‌హిట్ చిత్రాలకు పనిచేసి మాటల మాంత్రికుడిగా ప్రసిద్ధి చెందాడు త్రివిక్రమ్ శ్రీనివాస్. డైరెక్టర్‌గానూ ఎన్నో విజయవంతమైన సినిమాలు తీసి స్టార్ డైరెక్టర్ హోదా తెచ్చుకున్నాడు. మహేశ్‌బాబుతో తీసిన 'గుంటూరుకారం' సినిమా గతేడాది సంక్రాంతికి రిలీజై ఘనవిజయం సాధించింది. అయినప్పటికీ ఆయన ఏడాది కాలంగా మరో సినిమాను లైన్లో పెట్టలేకపోయారు. 'పుష్ప 2' తర్వాత అల్లు అర్జున్‌తో చేయాల్సి ఉండగా... అట్లీ ప్రాజెక్టు కారణంగా వీరిద్దరి సినిమా అటకెక్కింది. ఆ తర్వాత ధనుష్‌కి కథ వినిపించారని, ఆయన ఓకే చెప్పడంతో ఇద్దరి కాంబినేషన్లో ప్రాజెక్ట్ మొదలుకానుందని వార్తలొచ్చినా దానిపై ఎలాంటి ప్రకటన రాలేదు. దీంతో అసలు గురూజీ దారెటో తెలియక ఆయన అభిమానులు తికమకపడుతున్నారు. ఇంత పెద్ద డైరెక్టర్‌తో సినిమా చేయడానికి తెలుగులో హీరోలే కరువయ్యారా? అని చాలామంది సెటైర్లు వేస్తున్నారు. అయితే తనను అవాయిడ్ చేస్తోన్న హీరోలపై ప్రతీకారం తీర్చుకునేందుకు త్రివిక్రమ్ సమంతతో లేడీ ఓరియెంటెడ్ మూవీ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. త్రివిక్రమ్ దర్శకత్వంలో అత్తారింటికి దారేది, సన్నాఫ్ సత్యమూర్తి, అఆ.. చిత్రాల్లో సామ్ హీరోయిన్‌గా నటించిన సంగతి తెలిసిందే .ఈ మూడూ బ్లాక్‌బస్టర్సే. 2016లో వచ్చిన 'అఆ' తర్వాత సమంత ఆయన డైరెక్షన్లో నటించలేదు. పెళ్లి, విడాకులు, అనారోగ్యం కారణాలతో సమంత కెరీర్ స్పీడ్ తగ్గింది. ఈ నేపథ్యంలోనే నిర్మాతగా మారి ఇటీవలే 'శుభం' సినిమాని నిర్మించింది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో సామ్ మాట్లాడుతూ... తనకు తెలుగు సినిమాల్లో నటించాలని ఉందని, అయితే సరైన కథలు రావడం లేదని చెప్పుకొచ్చింది. మంచి లేడీ ఓరియెంటెడ్ సబ్జెక్ట్ వస్తే తప్పకుండా నటిస్తానని తెలిపింది. ఈ క్రమంలోనే సమంతతో సినిమా చేసేందుకు గురూజీ ముందుకొచ్చారట.

త్రివిక్రమ్ శ్రీనివాస్ ఇటీవలే వెంకటేష్‌తో ఓ ప్రాజెక్టు ఓకే చేసిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి ఆయన స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారట. దీన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మిస్తున్నట్లు ఫిల్మ్‌నగర్ టాక్. వెంకీ నటించిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' చిత్రాలకు త్రివిక్రమ్ రచయితగా పని చేసిన సంగతి తెలిసిందే. అయితే త్రివిక్రమ్ దర్శకుడిగా మారాక ఇన్నేళ్లకు వెంకటేశ్‌తో సినిమా తీస్తుండటంతో అంచనాలు భారీగా ఉన్నాయి. వెంకటేష్ కాల్షీట్లు ఖరారు కాగానే ఈ మూవీ సెట్స్‌పైకి వెళ్లనుంది. ఈలోగా సామ్ కోసం గురూజీ ఓ లేడీ ఓరియెంటెడ్ సబ్జెక్ట్ తయారు చేసే పనిలో ఉన్నారట. భారీ బడ్జెట్‌తో తెరకెక్కే బన్నీ, అట్లీ మూవీ పూర్తి కావడానికి చాలా టైమ్ పట్టే సమయముంది. ఈ గ్యాప్‌లో వెంకీతో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్, సమంతతో లేడీ ఓరియెంటెడ్ మూవీ తీయాలని త్రివిక్రమ్ ప్లాన్ చేసుకున్నారట. బన్నీ డేట్స్ ఇచ్చే టైమ్‌కి ఈ రెండు సినిమాలు పూర్తి చేసి రెడీ ఉండాలన్నది గురూజీ ప్లాన్‌గా తెలుస్తోంది.



# నెల రోజులో రెండు 200 కోట్ల సినిమాలు

మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ఈ ఏడాది రెండు బ్లాక్ బస్టర్ విజయాలను తన ఖాతాలో వేసుకున్నారు. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో వచ్చిన ఎంపురాన్' చిత్రం రూ.268 కోట్లకు పైగా వసూలు చేసి మలయాళ చిత్ర పరిశ్రమలో సరికొత్త రికార్డు సృష్టించింది. ఆ వెంటనే విడుదలైన 'తుడరుమ్' కూడా రూ.210 కోట్లకు పైగా వసూళ్లు సాధించి సంచలనం సృష్టించింది.

ఏడాది పొడవునా చేతినిండా సినిమాలతో బిజీగా ఉండే హీరోలలో మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ఒకరు. ఓవైపు కమర్షియల్ చిత్రాల్లో నటిస్తూనే మరోవైపు కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలతో అలరిస్తున్నారు. ప్రతీ ఏడాది కనీసం రెండు చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చే సీనియర్ హీరో.. ఈ సంవత్సరం ఇప్పటికే రెండు సినిమాలను రిలీజ్ చేసారు. ఇవి రెండూ బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించడమే కాదు, బాక్సాఫీస్ దగ్గర సరికొత్త రికార్డులు క్రియేట్ చేశాయి.

మోహన్ లాల్ హీరోగా పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా ఎంపురాన్'. 'లూసిఫర్'కు సీక్వెల్‌గా రూపొందిన పాన్ ఇండియా చిత్రం.. మార్చి 27న థియేటర్లలో విడుదలైంది. సినిమా చుట్టూ అనేక వివాదాలు చెలరేగినప్పటికీ, వసూళ్ల వేటలో వెనకబడలేదు. ప్రపంచ వ్యాప్తంగా రూ.268o కోట్లు కలెక్ట్ చేసి, అత్యధిక గ్రాస్ వసూలు చేసిన మలయాళ చిత్రంగా చరిత్ర సృష్టించింది. అత్యంత వేగంగా రూ.200 కోట్ల క్లబ్‌లో చేరిన ఫస్ట్ మలయాళ మూవీగానూ మరో రికార్డు నెలకొల్పింది.

'లూసిఫర్ 2' వచ్చిన నాలుగు వారాలకు 'తుడరుమ్' చిత్రాన్ని రిలీజ్ చేసారు మోహన్ లాల్. ఏప్రిల్ 25న మలయాళంలో విడుదలైన ఈ చిత్రం.. ఎవరూ ఊహించని స్థాయిలో కలెక్షన్స్ సాధించింది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటి వరకూ రూ.210o కోట్ల గ్రాస్ రాబట్టి, సంచలనం సృష్టించింది. కేవలం కేరళ బాక్సాఫీస్ దగ్గరే రూ.100 కోట్లు వసూలు చేసిన మొదటి మలయాళ మూవీగా రికార్డులకెక్కింది. ప్రస్తుతానికి అత్యధిక కలెక్షన్స్ అందుకున్న మలయాళ చిత్రాల జాబితాలో 'మంజుమ్మెల్ బాయ్స్' తర్వాత, మూడో స్థానంలో నిలిచింది.

ఇలా మోహన్ లాల్ నెల రోజుల గ్యాప్ లో బ్యాక్ టూ బ్యాక్ రెండు బ్లాక్ బస్టర్ హిట్లు కొట్టారు. రెండు 200 కోట్ల సినిమాలు అందుకున్నారు. మాలీవుడ్ లో హయ్యెస్ట్ కలెక్షన్స్ రాబట్టిన సినిమాల లిస్ట్‌లో టాప్-1, టాప్-3 ఆయన పేరిటే ఉన్నాయి. 64 ఏళ్ల వయసులో వరుసగా ఇలాంటి రేర్ రికార్డ్ సాధించడం మామూలు విషయం కాదు. అందుకే అభిమానులు ఫుల్ ఖుషీలో ఉన్నారు. యంగ్ హీరోలంతా ఆయన్ను చూసి నేర్చుకోవాలంటూ కామెంట్స్ పెడుతున్నారు.

# ఉపేంద్ర డైరెక్షన్‌లో వచ్చిన ఆ సినిమాకి 30 వసంతాలు



అవును.. మీరు విన్నది నిజమే. ఓ కన్నడ చిత్రాన్ని 555 సార్లు రీరిలీజ్ చేశారు. మన స్టార్ హీరోలను సినిమాలను ఐదారు సార్లు రీ-రిలీజ్ చేస్తేనే, అభిమానులు ఆహా ఓహో అని గొప్పగా చెప్పుకుంటున్నారు. అలాంటిది ఒక కన్నడ మూవీని అన్నిసార్లు రీరిలీజ్ చేసారంటే, దానికున్న క్రేజ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ఆ సినిమా మరేదో కాదు.. 'ఓం' (%హవీ%). ఉపేంద్ర దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమిది. ఇందులో శివరాజ్ కుమార్, ప్రేమ హీరో హీరోయిన్లుగా నటించారు. 1995 మే 19న రిలీజైన ఈ సినిమా.. బాక్సాఫీస్ దగ్గర సంచలనం సృష్టించింది. కన్నడ ఫిలిం ఇండస్ట్రీలో కల్ట్ క్లాసిక్ గా నిలిచిపోయింది.

'ఓం' సినిమాకి భాషతో సంబంధం లేకుండా అభిమానులు ఉన్నారు. అందుకే ప్రతి రెండు మూడు వారాలకు ఒకసారి రీ-రిలీజ్ చేస్తుంటారు. ఇప్పటివరకూ 555 సార్లు రీరిలీజ్ చేస్తే.. అందులో 70 సార్లు 100 రోజులు ఆడటం విశేషం. ఇది కన్నడలోనే కాదు, భారతీయ చిత్ర చరిత్రలోనే అరుదైన రికార్డ్. అందుకే ఓం లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకుంది. కన్నడ సినీ చరిత్రలో అత్యధికంగా ప్రదర్శించబడిన చిత్రంగా నిలిచింది. బెంగళూరులోని కపాలి థియేటర్‌లో 30 సార్లు విడుదలైన చిత్రంగా మరో రికార్డు ఈ సినిమా పేరిట ఉంది.

ఇదంతా ఇప్పుడు ఎందుకు చెప్పుకోవాల్సి వచ్చిందంటే, 'ఓం' సినిమా 556వ సారి రీ-రిలీజ్ కు రెడీ అవుతోంది. మే 19వ తేదీకి ఈ చిత్రం 30 వసంతాలు పూర్తి చేసుకోబోతుంది. ఈ నేపథ్యంలో మరోసారి థియేటర్లలోకి తీసుకురావడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే ఈ సినిమాని తెలుగులో డబ్ చేసి, తెలుగు రాష్ట్రాల్లో కూడా రీ రిలీజ్ చేయాలని సినీ అభిమానులు కోరుకుంటున్నాను. ఈ మేరకు సోషల్ మీడియాలో రిక్వెస్టులు పెడుతున్నారు. ఏదేమైనా ఒక సినిమా ఐదు వందల యాభై ఐదుసార్లు రీ-రిలీజ్ అవ్వడం అంటే మామూలు విషయం కాదు. ఇది ముందు ముందు ఇంకెన్ని సంచలనాలకు కేంద్రబిందువు అవుతుందో చూడాలి.

'ఓం' చిత్రాన్ని తన సోదరుడి స్నేహితుడైన పుర్షి అనే వ్యక్తి రియల్ లైఫ్ ఆధారంగా తెరకెక్కించినట్లు ఉపేంద్ర గతంలో ఓ సందర్భంలో వెల్లడించారు. ఈ మూవీని 1977లో తెలుగులో రీమేక్ చేశారు. ఇందులో రాజశేఖర్, ప్రేమ, భాగ్యశ్రీ ప్రధాన పాత్రలు పోషించారు. దీనికి ఉపేంద్రనే దర్శకత్వం వహించారు. ఇది ఆయనకు తెలుగు డెబ్యూ. ఇక్కడ కూడా అదే టైటిల్ పెట్టాలని అనుకున్నారు. కానీ ఆల్రెడీ మరో నిర్మాత టైటిల్ రిజిస్టర్ చేసుకోవడంతో, 'ఓంకారం' అనే పేరు పెట్టారు. కన్నడలో సెన్సేషన్ క్రియేట్ చేసిన ఈ చిత్రం.. తెలుగులో మాత్రం యావరేజ్ ఫలితాన్ని అందుకుంది. అయినప్పటికీ ఓ వర్గం ఫ్యాన్స్ కి విపరీతంగా నచ్చేసింది.

# ఆమీర్‌ఖాన్ మూవీ భారత్‌లో బ్యాన్

ఆమీర్ ఖాన్ నటించిన 'సితారే జమీన్ పర్' చిత్రం వివాదంలో చిక్కుకుంది. ట్రైలర్ ట్రెండింగ్ అవుతున్న సమయంలోనే సినిమాను బ్యాన్ చేయాలంటూ నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఆమీర్ ఖాన్ గతంలో టర్కీ అధ్యక్షుడిని కలవడమే దీనికి కారణం. నెటిజన్లు సినిమాను బాయ్‌కాట్ చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.




బాలీవుడ్ హీరో ఆమీర్ ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'సితారే జమీన్ పర్'. ఇదొక కామెడీ స్పోర్ట్స్ డ్రామా. అప్పుడెప్పుడో షూటింగ్ పూర్తి చేసుకుంది. గతేడాది క్రిస్మస్ కి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని అనుకున్నారు కానీ, కుదరలేదు. ఎట్టకేలకు ఈ మూవీ రిలీజ్ డేట్ లాక్ అయింది. 2025 జూన్ 20న ఈ చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ట్రైలర్ ని కూడా లాంచ్ చేసారు. అయితే ఊహించని విధంగా ఈ సినిమా ఇప్పుడు చిక్కుల్లో పడింది. 'సితారే జమీన్ పర్' ట్రైలర్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్న తరుణంలో.. ఈ సినిమాకి నిరసన సెగ తగిలింది. భారత్‌లో బ్యాన్ చేయాలంటూ నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. భారతీయు లందరూ ఈ సినిమాని బాయ్ కాట్ చేయాలంటూ పోస్టులు పెడుతున్నారు. ప్రస్తుతం ట్విట్టర్ ఎక్స్ లో ఈ ట్యాగ్ తో వేల కొలదీ పోస్టులు కనిపిస్తున్నాయి. కొందరు నెగెటివ్ కామెంట్స్ చేస్తుంటే, అభిమానులు మాత్రం ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు.

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' మిషన్ చేపట్టిన సంగతి తెలిసిందే. దీనికి యావత్ దేశం సపోర్టుగా నిలుస్తోంది. దాయాది పాకిస్తాన్ చర్యలను ప్రపంచ దేశాలు తప్పుబడుతున్నాయి. టర్కీ లాంటి కొన్ని దేశాలు మాత్రం పాక్ కి మద్దతు తెలిపాయి. అయితే ఒకప్పుడు ఇండియా చేసిన సహాయాన్ని మరిచి, మన శత్రు దేశానికి టర్కీ వంత పాడటంపై భారతీయులు మండిపడుతున్నారు. గతంలో ఆమీర్ ఖాన్ టర్కీ ఫస్ట్ లేడీని, అధ్యక్షుడిని కలిసిన విషయాన్ని గుర్తు చేస్తూ.. ఆయన నటించిన 'సితారే జమీన్ పర్' చిత్రాన్ని నిషేధించాలని డిమాండ్ చేస్తున్నారు.

'ఆపరేషన్ సిందూర్'పై ఆమీర్ ఖాన్ సోషల్ మీడియాలో స్పందించారు. తన ప్రొడక్షన్ హౌస్ అకౌంట్ లో పోస్ట్ పెట్టారు. అయితే 'సితారే జమీన్ పర్' సినిమా రిలీజ్ ఉందనే, రెండు రోజుల తర్వాత స్పందించారని.. ట్రైలర్ కి ఒక రోజు ముందుగా సైనికులకు సెల్యూట్ అంటూ నోట్ షేర్ చేరారని ఆరోపిస్తున్నారు. పాకిస్థాన్‌కు మద్దతు పలికిన టర్కీ అధ్యక్షుడిని ఆమీర్ ఖాన్ కలిశారని.. కాబట్టి ఆయన సినిమాని ఎవరూ చూడకూడదని అంటున్నారు. టర్కీ ప్రెసిడెంట్ తో ఉన్న వీడియోలు, ఫోటోలను వైరల్ చేస్తున్నారు. అయితే టర్కీతో ఇండియాకి సత్సంబంధాలు ఉన్నప్పుడు ఆమీర్ ఖాన్ అక్కడికి వెళ్లి వచ్చారని, ఆనాటి పరిస్థితులు వేరని అభిమానులు మద్దతుగా నిలుస్తున్నారు. అప్పుడెప్పుడో టర్కీకి వెళ్ళొచ్చారని 'సితారే జమీన్ పర్' సినిమాని బ్యాన్ చేయాలని అనడం సరికాదని అంటున్నారు.

అలా అయితే గతంలో ప్రధాని నరేంద్ర మోదీ కూడా టర్కీ ప్రెసిడెంట్ ని కలిశారు కదా? అని ప్రశ్నిస్తున్నారు. మరి రానున్న రోజుల్లో ఈ టాపిక్ పై నెట్టింట ఎలాంటి చర్చ జరుగుతుందో చూడాలి.